# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 38 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 12 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :38 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 12 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

- ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం ఆదేశం
- దసరా సామాన్యుల పండుగలా జరగాలి, వీఐపీలదిగా కాదని స్పష్టం
- అక్టోబర్ 13 నుంచి జాతీయ స్థాయి సరస్ మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు
- విజయవాడ ఉత్సవ్ 2.0తో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని సూచన
- రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో సీఎం సమీక్ష



పెన్ పవర్ డెస్క్:విజయవాడలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ 2.0లను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించా లని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ భారీ కార్యక్రమాల విజయానికి దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.దసరా ఉత్సవాలు సామాన్యుల పండుగలా జరగాలని, వీఐపీల కోసం కాదని సీఎం స్పష్టం చేశారు. "ఇంద్రకీలాద్రి ఉత్సవాలు సామాన్యుల దసరాగా ఉండాలి, వీఐపీల దసరాగా కాదు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలి" అని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో, వారి రాక వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. వీఐపీల రాకతో విధించే ట్రాఫిక్ ఆంక్షల గురించి ప్రజలకు ముందుగా తెలియజేయాలని, వారి ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు.అక్టోబర్ 13 నుంచి 31 వరకు పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'జాతీయ సరస్ మేళా–2026' దేశానికే ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ మేళాకు, దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్న నేపథ్యంలో ఆమె పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన కోసం 576 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, అందులో 208 స్టాళ్లు ఏపీకి చెందినవని అధికారులు వివరించారు. మన రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను 'స్వయం ఏపీ' బ్రాండ్ కింద జాతీయ స్థాయిలో ప్రదర్శించి, విక్రయించేందుకు ఈ మేళా గొప్ప వేదిక కావాలని సీఎం అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0'ను కూడా ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ వరుస కార్యక్రమాల వల్ల భక్తులు, పర్యాటకుల రాకతో ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఏపీ పంచాయతీరాజ్ దేశంలోనే నెంబర్ 1..

### పవన్ కళ్యాణ్ పాలనపై చిరంజీవి ప్రశంసలు

- కపిలేశ్వరపురం వచ్చిన చిరంజీవి.. కూటమి ప్రభుత్వ పాలనపై వ్యాఖ్యలు
- తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించిన చిరంజీవి
- ఏపీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించిన మెగాస్టార్
- రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని వ్యాఖ్య
- పవన్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు దేశంలో మొదటి ర్యాంక్ వచ్చిందని వెల్లడి
- ప్రజలకు ఇలాగే మంచి జరగాలని ఆకాంక్ష

పెన్ పవర్ డెస్క్:మెగాస్టార్ చిరంజీవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తోందని ఆయన కితాబిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా, కపిలేశ్వరపురం పర్యటన సందర్భంగా ఆయన

- మిగతా 2లో



## సీఎంకు ఉరవకొండ అభివృద్ధి నివేదిక..

### ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన

- ఉరవకొండ అభివృద్ధి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించిన మంత్రి పయ్యావుల
- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలతో పుస్తకం రూపకల్పన
- అభివృద్ధి పనులపై ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం సూచన
- గత ప్రభుత్వ విధ్వంసం, తమ ప్రభుత్వ వికాసం మధ్య తేడా చెప్పాలన్న చంద్రబాబు

- మిగతా 2లో

## జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు



- ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన చేస్తున్నారన్న మంత్రి
- ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
- వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు
- అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్

- మిగతా 2లో

## వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం

- రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం
- వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి
- రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
- గత వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని పార్టీ రంగుల కోసం దుర్వినియోగం చేసిందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:"వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం. మేం అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూస్తున్నాం. ఏ పార్టీ బతకాలనేది కాదు, వ్యవస్థలు బతకాలి, గ్రామాలు బాగుపడాలి, ప్రజల జీవితాలు మెరుగుపడాలి. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత, వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నాను"

- మిగతా 2లో



## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి..

### ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు

- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం

- మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం సీట్లు..

### ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌పై చంద్రబాబు ధీమా

- బీసీ రిజర్వేషన్లను తగ్గించి వైసీపీ అన్యాయం చేసిందని విమర్శ
- విజయవాడ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశం
- పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా కొనసాగుతోందని వెల్లడి
- స్థానిక ఎన్నికల విజయంతో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామని ధీమా

- మిగతా 2లో





## యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు

### పాకిస్థాన్‌కు ఇరాన్ వార్నింగ్

- సౌదీ-టర్కీ-పాకిస్థాన్ రక్షణ ఒప్పందంపై ఇరాన్ తీవ్ర అభ్యంతరం
- యెమెన్‌లో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- పాకిస్థాన్ మధ్యవర్తి పాత్ర కోల్పోయిందన్న ఇరాన్ చట్టసభ సభ్యులు
- సౌదీకి కాగితపు ఒప్పందాలు భద్రత ఇవ్వలేవని ఎద్దేవా
- ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచిన కొత్త సైనిక కూటమి

- మిగతా 2లో

## ప్రభుత్వం భయపడుతోంది..

### అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది: సీజేపీ

- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోందని సీజేపీ ఆరోపణ
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశామన్న అశుతోష్ రంకా
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శ
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషమని వ్యాఖ్య
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

పెన్ పవర్ డెస్క్:ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోం దని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా

- మిగతా 2లో






## ఆఫ్రికా తీరంలో పెను విషాదం..

### పడవ ప్రమాదంలో 109 మంది మృతి

**ఆఫ్రికా తీరంలో వలసదారులతో వెళుతున్న పడవ బోల్తా**

**ప్రమాదంలో 15 మంది చిన్నారులతో సహా 109 మంది మరణం**

**మరో 116 మంది ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**జిబౌటి నుంచి యెమెన్‌కు వెళుతుండగా జరిగిన ఘోర దుర్ఘటన**

**80 మందిని అధికారులు కాపాడగా, సహాయక చర్యలు చేపట్టిన ఐఓఎం**

పెన్ పవర్ డెస్క్:ఆఫ్రికా తీరంలో పెను విషాదం చోటుచేసుకుంది. మెరుగైన భవిష్యత్తు కోసం వలస వెళుతున్న వారి జీవితాలు సముద్రంలో కలిసిపోయాయి. సుమారు 350 మందితో ప్రయాణిస్తున్న ఒక పడవ బోల్తా పడిన ఘటనలో 109 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 15 మంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 116 మందికి పైగా గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) ఆదివారం ప్రకటించింది.వివరాల్లోకి వెళితే, అక్టోబర్ 8–9 మధ్య రాత్రి సమయంలో జిబౌటి నుంచి యెమెన్‌కు వలసదారులతో ఈ పడవ బయలుదేరింది. జిబౌటిలోని ఒబాక్ పోర్ట్ పట్టణానికి ఉత్తరాన ఉన్న గుహెరే సమీపంలోకి రాగానే పడవ

- మిగతా 2లో

## చింత చెట్టు కింద కూర్చుని గిరిజనులతో పవన్ కళ్యాణ్ మమేకం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం గిరిజన గూడెంలో పర్యటించి, అడవి బిడ్డలతో మమేకమయ్యారు. మారుమూల గ్రామానికి స్వయంగా వెళ్లి, చింతచెట్టు

- మిగతా 2లో

## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా..

### తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్



- చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం
- జెండా ఊపి రైలును ప్రారంభించి ప్రధాని మోదీ, సీఎం విజయ్
- కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
- సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం
- పశ్చిమ శివార్ల నుంచి నగర కేంద్రానికి తగ్గనున్న ప్రయాణ సమయం

- మిగతా 2లో




## చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా..

## తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్

చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పూనమల్లి-వడపళని మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేడు కలిసి ప్రారంభించారు. పోరూర్ బైపాస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు నేతలు జెండా ఊపి తొలి రైలు సర్వీసును ప్రారంభించారు. అనంతరం కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. కారిడార్ 4లో భాగంగా సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో ఈ కొత్త మార్గాన్ని నిర్మించారు. 15 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో మొత్తం 11 ఎలివేటెడ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. ముఖ్యంగా, కొన్నిచోట్ల డబుల్ డెక్కర్ సెక్షన్‌ను నిర్మించడం ఈ మార్గం ప్రత్యేకత. అంతేకాకుండా భవిష్యత్తులో డ్రైవర్ అవసరం లేకుండానే రైళ్లను నడిపేందుకు వీలుగా ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది రైళ్ల రాకపోకలలో కచ్చితత్వాన్ని, భద్రతను పెంచుతుంది.ఈ కొత్త మెట్రో కారిడార్ అందుబాటులోకి రావడంతో చెన్నై పశ్చిమ శివారు ప్రాంతాలైన పూనమల్లి వంటి ఏరియాల నుంచి వడపళని వంటి నగర కేంద్ర ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది. రోజూ ప్రయాణించే వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన వెంటనే ఈ మార్గంలో ప్రయాణికుల కోసం సాధారణ సర్వీసులను కూడా ప్రారంభించారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ఈ కొత్త మెట్రో లైన్ చెన్నై నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

## ఆఫ్రికా తీరంలో పెను విషాదం..

## పడవ ప్రమాదంలో 109 మంది మృతి

అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 109 మృతదేహాలను వెలికితీశారు. వీరిలో 52 మంది పురుషులు, 42 మంది మహిళలు, 15 మంది చిన్నారులు (తొమ్మిది మంది బాలికలు, ఆరుగురు బాలురు) ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ప్రమాదం నుంచి 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడగా, వారందరూ ఇథియోపియా జాతీయులని ఐఓఎం తెలిపింది. వీరిలో 64 మందికి ఒబాక్‌లోని తమ మైగ్రెంట్ రెస్పాన్స్ సెంటర్‌లో ఆశ్రయం కల్పించి, అవసరమైన సహాయం అందిస్తున్నట్లు పేర్కొంది. జిబౌటియన్ అధికారులు గల్లంతైన వారి కోసం గాలింపు మరియు సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పడవ మునిగిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.ఈ ఘటనపై జిబౌటిలోని ఐఓఎం చీఫ్ ఆఫ్ మిషన్ అలెగ్జాండర్ కోయిసాక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఇది హృదయ విదారకమైన ప్రాణ నష్టం. గల్ఫ్ దేశాలకు చేరుకోవాలనే ఆశతో వేలాది మంది వలస జీవులు ప్రయాణించే ఈ మార్గంలో ఉన్న ప్రమాదాలకు ఈ ఘటన అద్దం పడుతోంది” అని ఆయన అన్నారు. ఐఓఎం మిస్సింగ్ మైగ్రెంట్స్ ప్రాజెక్ట్ ప్రకారం, 2025లోనే ఈ మార్గంలో 900 మందికి పైగా వలసదారులు మరణించడం లేదా గల్లంతవడం గమనార్హం.

## జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు

వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే జగన్ రాజకీయ నీతి అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనపై ఉన్న ఆర్థిక నేరాల కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ఎదుటివారిపై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన పత్రికలో తప్పుడు కథనాలు, కార్టూన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గుడ్డ కాల్చి ఎదుటివారి మీద వేయడం జగన్‌కు అలవాటుగా మారిందని, దర్యాప్తు సంస్థల విచారణకు రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు.తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ సుమారు రూ.48 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై 2011లో కాంగ్రెస్ హయాంలోనే సీబీఐ కేసులు నమోదు చేసిందని మంత్రి గుర్తుచేశారు. “షెల్ కంపెనీలను సృష్టించి, కంపెనీల వాటాల విలువను కృత్రిమంగా పెంచి, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకే ఇప్పుడు జగన్ నానా తంటాలు పడుతున్నారు” అని రవీంద్ర వివరించారు.

**వివేకా హత్య నుంచి ఈడీ విచారణ వరకు.. అన్నీ నాటకాలే**

తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. “అప్పట్లో చంద్రబాబుపై నిందలు వేస్తూ ‘నారాసుర రక్త చరిత్ర’ అంటూ సాక్షి పత్రికలో కథనాలు రాయించారు. కానీ, ఆయన చెల్లెలు సునీత న్యాయపోరాటంతో నిజాలు వెలుగులోకి వచ్చి, విచారణ తాడేపల్లి ప్యాలెస్ వైపు దారితీయలేదా?” అని జగన్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఈడీ విచారణ వేగవంతం అవుతుండటంతో, దానిని అడ్డుకునేందుకు జగన్ 4,000కు పైగా డిశ్చార్జ్ పిటిషన్లు వేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

**అసత్యాల ‘సాక్షి’.. దర్యాప్తు సంస్థలపై దుష్ప్రచారం**

అవినీతి సొమ్ముతో ఏర్పాటైన సాక్షి పత్రిక, పేరుకు మాత్రమే సాక్షి అని, అది అసత్యాలకు నిలువుటద్దంగా మారిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈడీ అనేది కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని, రాష్ట్ర ప్రభుత్వానికి దానితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. “విచారణ వేగవంతం అవుతుంటే, దానిపై రాజకీయ కక్ష సాధింపు అని ముద్ర వేస్తూ సాక్షిలో కార్టూన్లు, కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది దర్యాప్తు సంస్థల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడమే” అని అన్నారు.

## చింత చెట్టు కింద కూర్చుని గిరిజనులతో పవన్ కల్యాణ్ మమేకం

కింద రచ్చబండపై కూర్చుని వారి సమస్యలను ఓపికగా విన్నారు. అక్కడికక్కడే పరిష్కారాలు చూపుతూ, కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ఆదేశాలు జారీ చేసి గిరిపుత్రుల్లో భరోసా నింపారు.పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గంలోని రాకోట గిరిశిఖర గ్రామంలో ‘అడవి తల్లి బాట 2.0’ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాకవాడ, రాకోట, సువర్లవాడ, వేములకొండ గ్రామాలను కలిపే 3.4 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ. 2.29 కోట్లతో శంకుస్థాపన చేశారు. అనంతరం రాకోట గ్రామంలో చింతచెట్టు కింద ఏర్పాటు చేసిన ‘మాటా-మంతి’ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాకోటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ విద్య, వైద్య, మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

ప్రజల వినతులపై తక్షణమే స్పందించిన పవన్ కల్యాణ్, శిథిలావస్థలో ఉన్న రాకోట పాఠశాల పునరుద్ధరణకు రూ. 20 లక్షలు, గ్రామ ఆరోగ్య కేంద్రానికి రూ. 15 లక్షలు, హనుమాన్ ఆలయ అభివృద్ధికి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. వీటితో పాటు పరిసర గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి వివిధ పథకాల కింద సుమారు రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.అంతకుముందు గ్రామానికి చేరుకున్న పవన్ కల్యాణ్‌కు గిరిజన మహిళలు పూలు చల్లుతూ, హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన స్థానిక ఎంపీపీ పాఠశాలను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం వెదురు ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను కలిసి, ప్రభుత్వ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద రైతులకు వ్యవసాయ పనిముట్లను కూడా పంపిణీ చేశారు. ఉప ముఖ్యమంత్రి నేరుగా తమ గ్రామానికి వచ్చి సమస్యలు తీర్చడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

# వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం

అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో “అడవితల్లి బాట 2.0” కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాము బాధ్యతలు స్వీకరించాక వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేశామని, తమకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తెలిపారు.ఈ సందర్భంగా రూ.2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనలు నిర్మించనున్నట్లు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజావసరాలు తీర్చాల్సిన వందల కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడానికి, వాటిని తొలగించడానికి దుర్వినియోగం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అదే నిధులతో ఎన్నో గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించి ఉండవచ్చన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు సమయంలోనూ రోడ్లపైకి వచ్చి పోరాడిన జనసైనికులు, వీరమహిళల త్యాగాలను మరువలేమని అన్నారు. వారి త్యాగాలకు గుర్తింపుగా, పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన కార్యకర్తలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అని, కొండలను తొలచి, రాక్ కటింగ్ వంటి పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తాము నిర్మిస్తున్న రోడ్ల నాణ్యతను స్థానిక ప్రజలే పర్యవేక్షించాలని కోరారు. ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఉద్యానవనాల అభివృద్ధి, పర్యాటక రంగ ప్రోత్సాహం, మొబైల్ కనెక్టివిటీ వంటి చర్యలు చేపడుతున్నామని వివరించారు. అటవీ అనుమతులు వేగవంతం చేసి సెల్ టవర్లు, రహదారుల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కోరిన పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అధికార అహంకారంతో ప్రజలను భయపెట్టే రోజులు పోయాయని, తప్పును ప్రశ్నించే ధైర్యంతో పాటు బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం సీట్లు..

## ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌పై చంద్రబాబు ధీమా

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) తెలుగుదేశం పార్టీ తరఫున 40 శాతం వరకు సీట్లు కేటాయించనున్నట్లు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఈ ఎన్నికల ఫలితాల ఆధారంగానే పార్టీ నాయకుల పనితీరును అంచనా వేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదాపు సగం ఉన్న బీసీల సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. రిజర్వేషన్లు అందకుండా అడ్డుకోవడానికి, ఎన్నికలను వాయిదా వేయడానికి వైసీపీ కోర్టు మెట్లెక్కిందని విమర్శించారు. వైసీపీ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో గెలుపు అవకాశాలు, నిజాయతీ, సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.మరోవైపు, విజయవాడలో జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవ రాత్రి వేడుకలను విజయవంతం చేయాలని, విజయవాడ ఉత్సవ్ 2.0ను ఘనంగా నిర్వహించాలని దేవాదాయ, పర్యాటక శాఖలను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. “అడవి తల్లి బాట” తొలి దశలో 1,976 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం పూర్తి కావడం పట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా సాగుతోందని చంద్రబాబు అన్నారు. విజయవాడ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, సంక్రాంతికి నెల్లూరులో మరో 4,000 మందికి పట్టాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని, స్థానిక ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. “ఆరోగ్యవంతమైన, సంపన్న, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్” నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి..

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్లా ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## సీఎంకు ఉరవకొండ అభివృద్ధి నివేదిక..

ఆర్థిక మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో అమరావతిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని సీఎంకు అందజేశారు. నియోజకవర్గ ప్రోగ్రెస్ కార్డు తరహాలో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు మంత్రి పయ్యావుల తెలిపారు. ఉరవకొండకు తాగునీటి సరఫరా, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు, కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం, నూతన భవనాల మంజూరు వంటి పనుల వివరాలను ఇందులో పొందుపరిచినట్లు సీఎంకు వివరించారు.

ఈ నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మంత్రి పయ్యావులను అభినందించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేయడంతో పాటు, వాటి వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న వికాసానికి మధ్య తేడాను ప్రజలకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్యేలందరూ ఇలాంటి నివేదికలు, ప్రోగ్రెస్ కార్డులను ప్రజల ముందు ఉంచాలని అభిప్రాయపడ్డారు.తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు, లిఫ్ట్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసి సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వం భయపడుతోంది..

జరుగుతున్న పోరాటంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, “గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి కిడ్నాప్ చేసినంత పని చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, మేము మా తల్లిదండ్రుల నుంచి విన్న 1975 ఎమర్జెన్సీ కథలను కూడా ఈ 72 గంటల పరిణామాలు మించిపోయాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. “ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు” అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, పూర్తిగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే పనిచేస్తోందని, కేవలం బీజేపీని ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబంలో జరిగిన విషాదం పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై అశుతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అభిజీత్ నాయనమ్మ మరణవార్త తెలిసినప్పుడు కూడా ఢిల్లీ పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారని, కెమెరాలు, మైక్రోఫోన్లతో వచ్చి ఆ విషాదాన్ని కూడా ఒక ప్రదర్శనగా మార్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. “తన తల్లిదండ్రులు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, వారికి సులభంగా ఆందోళన కలుగుతుందని, అందుకే తన కజిన్‌తో మాట్లాడనివ్వాలని అభిజీత్ వేడుకున్నా ఢిల్లీ పోలీసులు కనికరించలేదు” అని రంకా తెలిపారు.తాను తన నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని సొంత ఊరికి వెళుతున్నానని, అయితే సీజేపీ వెనక్కి తగ్గదని, బెదిరింపులకు భయపడదని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. అభిజీత్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో తామంతా అతడికి అండగా నిలుస్తామని రంకా అన్నారు.ఈ పోరాటంలో తమకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు సీజేపీ కృతజ్ఞతలు తెలిపింది. “నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, పినరయి విజయన్ వీధుల్లోకి వచ్చి యువతతో కలిసి నిలబడటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వారు చేస్తున్న పోరాటానికి నిదర్శనం. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు” అని రంకా పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ వంటి వామపక్ష విద్యార్థి సంఘాల సభ్యులను కూడా పోలీసులు అత్యంత క్రూరంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. “ఈ పోరాటం ఇప్పుడే మొదలైంది. దీనిని ఒక యుద్ధంగా మార్చినందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి” అని ఆయన వ్యాఖ్యానించారు.

## ఏపీ పంచాయతీరాజ్ దేశంలోనే నెంబర్ 1..

- మొదటి పేజి తరువాయి

స్థానికులతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఏపీలో పాలన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.చాలా కాలం తర్వాత రాష్ట్రానికి వచ్చానని, ఇక్కడ పాలన ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నానని చిరంజీవి చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో మంచి మార్పులు వచ్చాయని ప్రజలు తనకు చెప్పినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా తన సోదరుడు పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ పనితీరును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో దేశవ్యాప్తంగా 23వ ర్యాంకులో ఉన్న పంచాయతీరాజ్ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకోవడం గర్వకారణమని అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పరోక్షంగా సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇలాగే మంచి జరగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్లు చిరంజీవి తెలిపారు.తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీఎస్ఎల్ హాస్పిటల్, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్మించిన వైద్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం చిరంజీవి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధి ముదిరిన తర్వాతే చాలామంది మేల్కొంటున్నారని, లక్షణాలను ముందుగా గుర్తిస్తే సులభంగా కోలుకోవచ్చని సూచించారు. తన భార్య, సోదరి, తల్లికి క్రమం తప్పకుండా క్యాన్సర్ పరీక్షలు చేయిస్తానని తెలిపారు. ముఖ్యంగా మహిళలు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.నటుడు మురళీమోహన్ ఆరోగ్యాన్ని చూశాక, తాను కూడా మరింత జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించానని చిరంజీవి పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని వివరిస్తూ, తాను హైదరాబాద్ నుంచి గాజు వాటర్ బాటిళ్లను తెచ్చుకుంటానని చెప్పారు. ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల గుండెపోటు ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి చిరంజీవి హాజరవడంతో మెగా అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన్ను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఛైర్మన్ గన్ని భాస్కర్ రావు, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు జీవీబీ చౌదరి, పలువురు మంత్రులు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు

సౌదీ అరేబియా, టర్కీలతో కలిసి పాకిస్థాన్ ఏర్పాటు చేసిన రక్షణ ఒప్పందం కార్యాచరణలోకి రావడంపై ఇరాన్ తీవ్ర స్వరంతో స్పందించింది. యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే ప్రాంతంపై తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని హెచ్చరించింది. ముఖ్యంగా, అమెరికాతో చర్చల విషయంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ ఈ కూటమిలో చేరడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం, సౌదీ మౌలిక సదుపాయాలపై హౌతీల క్షిపణి, డ్రోన్ దాడులు పెరగడంతో, ఈ త్రైపాక్షిక ఒప్పందం అక్టోబర్ 5 నుంచి కార్యాచరణ దశలోకి ప్రవేశించింది. సౌదీ అరేబియాకు మద్దతుగా టర్కీ, పాకిస్థాన్ చర్యలు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో, వేలాది మంది పాకిస్థాన్ సైనికులను సౌదీకి పంపవచ్చనే వార్తలపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ స్పందించారు. “మేము కూడా ఈ వార్తను విన్నాం. అది నిజం కాదని ఆశిస్తున్నాం. యెమెన్ విషయంలో ఏ దేశం జోక్యం చేసుకున్నా ప్రాంతంలో అవాంఛనీయ పరిణామాలు తప్పవు” అని ఆయన స్పష్టం చేశారు.అయితే, టర్కీ కంటే పాకిస్థాన్‌పైనే ఇరాన్ తన విమర్శలను ఎక్కువగా కేంద్రీకరించింది. టెహ్రాన్, వాషింగ్టన్ మధ్య మధ్యవర్తిగా ఇస్లామాబాద్ పోషిస్తున్న ప్రముఖ పాత్రే ఇందుకు కారణం. ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు అహ్మద్ నదేరి మాట్లాడుతూ, “యెమెన్ ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో సౌదీ పక్షాన పాకిస్థాన్ చేరడం.. ఆ దేశం ఇకపై మధ్యవర్తిగా కాకుండా, ప్రాంతీయ జోక్యదారుగా మారిందని చూపిస్తోంది” అని సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు.మరోవైపు, ఇరాన్‌లోని పలువురు చట్టసభ సభ్యులు ఈ ఒప్పందాన్ని ఓ కాగితపు ఒప్పందంగా కొట్టిపారేశారు. పార్లమెంట్ జాతీయ భద్రత కమిటీ సభ్యుడు ఇబ్రహీం రెజాయీ సౌదీని ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శించారు. “ఏళ్ల తరబడి అమెరికాను ఏకపక్షంగా వాడుకున్నా రాని భద్రత, ఇప్పుడు టర్కీ, పాకిస్థాన్‌లతో చేసుకున్న కాగితపు ఒప్పందం వల్ల వస్తుందా? అనేది సౌదీలు తెలుసుకోవాలి. భద్రత కోసం ఇతరులను వేడుకోవాల్సిన దుస్థితి రాకుండా మీ విధానాలను సరిదిద్దుకోండి” అని ఆయన హితవు పలికారు.

ఇరాన్ ప్రభుత్వ మీడియా కూడా ఈ కూటమిని తీవ్రంగా విమర్శిస్తోంది. “యెమెన్ ప్రజలకు వ్యతిరేకంగా సౌదీ యుద్ధంలో టర్కీ, పాకిస్థాన్ చేరాయి” అని తస్నీమ్ న్యూస్ పేర్కొనగా, “ఇది మక్కా కూటమా లేక యెమెన్‌లోని అణగారిన ప్రజలకు వ్యతిరేకంగా ఏర్పడిన కూటమా?” అని నూర్ న్యూస్ ప్రశ్నించింది. ఈ పరిణామం పశ్చిమాసియాలో ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది.

# 90 వార్డ్ లో శ్రీ దుర్గా దేవి నవరాత్రి మహోత్సవములు



**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 11** జీవీఎంసీ 90 వార్డులో శ్రీ దుర్గా దేవి నవరాత్రి మహోత్సవములు సీతారాం నగర్ నందు స్టార్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుండి మహోత్సవ వేడుకలు ఘనం గా ప్రారంభించారు . శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారిని వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్, జనసేన వార్డు ఇంచార్జ్ పోలా రౌతు వెంకటరమణ , వార్డ్ మాజీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ, రాము దర్శించుకున్నారు . ఈ కార్యక్రమంలో స్టార్ బాయ్స్ యూత్ సభ్యులు కాజా, భాస్కర్, తేజ, వి.ఎన్.రావు ,ఆదిత్య ,శేఖర్, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ప్రధాని మోదీకి 25 ఏళ్ల సుదీర్ఘ పాలన - ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్ ర్యాలీ

**14వ వార్డు దుర్గాలమ్మ ఆలయం నుండి ఆర్కే బీచ్ కాళీమాత గుడి వరకు కూటమి నేతల ర్యాలీ**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబర్ 11:**భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలన అందించిన సందర్భాన్ని పురస్కరించుకుని,ఆయన జన్మదిన వేడుకల్లో భాగంగా "సేవా సంకల్ప్ అభియాన్" పేరుతో విశాఖలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.

విశాఖ తూర్పు నియోజకవర్గం 14వ వార్డులోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద నుండి ఈ ర్యాలీ ప్రారంభమైంది. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆర్కే బీచ్ లోని శ్రీ కాళీమాత గుడి వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముగడ రాజారావు, కాకి గంగరాజు, రాగతి మధుపాడ సన్యాసిరావు, పల్లా నాని తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా అవినీతి రహిత,అభివృద్ధి ప్రధాన పాలన అందిస్తున్న ప్రధాని మోదీనాయకత్వం దేశానికి ఎంతో అవసరమని, ఆయన మరెన్నో ఏళ్లు ప్రధానిగా కొనసాగాలని ఆకాంక్షించారు.దేశ సేవే లక్ష్యంగా మోదీ.చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# గిరిజన ప్రాంతాల్లో డోలి కష్టాలు వర్ణనాతీతం



- స్వాతంత్ర్యం వచ్చి దశబ్దాలు గడిచిన కరువైన రహదారి సౌకర్యం.
- అనారోగ్యంలో ఉన్న రోగికు వైద్యం కొరకు డోలి కట్టి ఆసుపత్రికి తరలింపు.
- ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలి అంటున్న గ్రామస్తులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 11.**గిరిజన ప్రాంతాల్లో డోలి కష్టాలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. సరైన రహదారి సౌకర్యాలు, రవాణా వ్యవస్థ లేకపోవడం వల్ల కొండ ప్రాంతాల్లో నివసించే గిరిజనులు అత్యవసర సమయాల్లో పడుతున్న ఇబ్బందులు గుండెలను పిండేస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, ఏనుగురాయి పంచాయతీ, మురుగుచెరువు గ్రామానికి చెందిన ముకుంద పడాల్ ఆదివారం కళ్ళు తిరిగి పడిపోగా అతనికి వైద్యం అందించేందుకు ఆసుపత్రికి తరలించుటకు కనీసం గ్రామానికి అంబులెన్స్ కూడా రాలేని దుర్భార పరిస్థితిలో గ్రామస్తులు డోలి కట్టి, కావడి చేసి ఆసుపత్రికి తరలించమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రసవ వేదనతో బాధపడే గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించడానికి ఎటువంటి వాహనాలు రావని, దీంతో గిరిజనులు కర్రలకు దుప్పట్లు లేదా మంచాలు కట్టి, వారిని 'డోలి'లలో మైళ్ల దూరం మోసుకుంటూ వెళ్లాల్సి వస్తోందన్నారు. కొండ దారుల్లో వాగులు, వంకలు దాటుకుంటూ మైళ్ల దూరం డోలిలో మోసుకెళ్లే సరికి సమయం గడిచి పోతోందని, ఈ క్రమంలో దారిలోనే కొందరు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా గిరిజన ప్రాంతంలో జరుగుతున్నాయన్నారు. తీవ్రమైన జ్వరం, గుండెపోటు లేదా ప్రమాదాలకు గురైన వృద్ధులను, చిన్న పిల్లలను సైతం ఇలాగే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని వైద్యం కోసం తరలిస్తుంటారని స్వాతంత్ర్య భారతంలో గిరిజనుల బ్రతుకులు మారేది ఎప్పుడునని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడినప్పుడు కొండ దారులు బురదమయంగా మారతాయి. అలాంటి సమయంలో ప్రాణాలకు తెగించి మరీ డోలి సహాయంతో రోగులను ఆసుపత్రులకు చేర్చాల్సి వస్తుందన్నారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతికత ఎంత ముందుకు దూసుకెళ్తున్నా, ఇప్పటికీ గిరిజన గూడేల్లో కనీస రహదారి సౌకర్యం లేక 'డోలి మోతలు' సాగడం వారి దైన్య స్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి 200 మంది చేరిక

## పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 11. :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. 34వ వార్డు సీనియర్ నాయ కుడు జెర్రిపోతుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివా రం సాయంత్రం విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే జనసేన పార్టీ కండువా లు కప్పి సాదరంగా ఆహ్వానించారు.వైసీపీ నుంచి జనసేనలో చేరిన వారిలో స్టేట్ బూత్ వింగ్ సెక్రటరీ శంఖబత్తుల సన్యాసిరావు, వార్డు మహిళా అధ్యక్షురాలు సరిపిల్లి అరుణ, బూత్ అధ్యక్షులు వల్లి శ్రీనివాసరావు, శ్రీరాం నరసిం గరావు, శ్రీరాం శేఖర్, కంబాల జగదీష్, యాళ్ల జిరావు, సీనియర్ వైసీపీ నాయకుడు జి. రామ కృష్ణ చిన్న తదితరులు ఉన్నారు.34వ వార్డు లోని చంగల్రావుపేట బజార్, బుక్కా వీధి, కొత్త అగ్రహారం ప్రాంతాలకు చెందిన పలువురు నా యకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీ లో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 36వ వార్డు అధ్యక్షుడు పడ మటి శ్రీనివాస్, కోసూరు వాసు, శ్రీధర్, పరమేష్, రాజ్ కుమార్, పరశురామ్, సోమేశ్వరరావు, వాసుపల్లి సురేష్ తదితర జనసేన నాయకులు, వీర మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ హైవేపై రూ.8.98 కోట్ల బంగారం పట్టివేత..!



**కారు సీటు కింద సీక్రెట్ అరలో విదేశీ బంగారం - వెంబడించి పట్టుకున్న డీఆర్ఐ**

**విశాఖపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 11:** విశాఖపట్నం జాతీయ రహదారిపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ విదేశీ బంగారం అక్రమ రవాణాను భగ్నం చేశారు. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న దాదాపు రూ.9 కోట్ల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

డీఆర్ఐ అధికారులకు పక్కా సమాచారం అందడంతో విశాఖ హైవేపై ఒక కారును వెంబడించి పట్టుకున్నారు. కారును క్షుణ్ణంగా తనిఖీ చేయగా ముందు సీటు కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రహస్య అరలో దాచిన మూడు ప్యాకెట్లలో విదేశీ బంగారం కడ్డీలు బయటపడ్డాయి.

**స్వాధీనం చేసుకున్న బంగారం వివరాలు:**

- మొత్తం బరువు: 5,832.90 గ్రాములు (సుమారు 5.8 కిలోలు)
- మార్కెట్ విలువ: రూ. 8.98 కోట్లు

ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన అధికారులు, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. ఈ బంగారం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, హైదరాబాద్‌లో ఎవరికి అందజేయాలి, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు అనే కోణాల్లో డీఆర్ఐ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఏయూలో రూ.115 కోట్ల అంచనా వ్యయం పెంపుపై అనుమానాలు

## స్వతంత్ర విచారణ జరిపించాలి: వైఎస్సార్‌సీపీ నేత కొండా రాజీవ్ గాంధీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 11 :** ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నిర్మాణ పనుల అంచనా వ్యయాన్ని నాలుగు నెలల్లోనే రూ.95 కోట్ల నుంచి రూ.210 కోట్లకు పెంచడంపై అను మానాలున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికా ర ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ఆరోపించారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మెగా సెంట్రల్ మెస్, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్ నిర్మాణాల అంచనాల ను భారీగా పెంచడంపై ప్రభుత్వం వివరణ ఇ వ్వాలని డిమాండ్ చేశారు. ఏయూ సివిల్ ఇం జనీరింగ్ విభాగాన్ని పక్కనపెట్టి ఏపీఈడబ్ల్యూ ఐడీసీకి పనులు అప్పగించడంపైనా ప్రశ్నలు లేవనెత్తారు.మరోవైపు, హాస్టళ్లలో మౌలిక వస తుల కొరత, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రకటించిన రూ.500 కోట్ల నిధుల విడుదల, వర్సిటీకి చెందిన సుమారు రూ.300 కోట్ల నిధు ల మళ్లింపు ఆరోపణలపై ప్రభుత్వం స్పందించా లని కోరారు.2014 నుంచి చేపట్టిన నిర్మాణ పనులపై స్వతంత్ర నిపుణుల కమిటీతో విచా రణ జరిపించి, నాణ్యతా పరీక్షల నివేదికలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం స్పష్టత ఇవ్వకపోతే విద్యార్థి, ప్రజా సంఘా లతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరిం చారు.

# శ్రీ మంగళ కాళీపీఠంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- లోకకల్యాణం కోసం శ్రీ మహాకాళి హోమం
- భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆరాధన
- ప్రజల శ్రేయస్సు..దేశ సౌభాగ్యమే లక్ష్యంగా ప్రత్యేక హోమం

**విశాఖ,పెన్ పవర్, అక్టోబర్ 11 :**శరన్నవరాత్రి శుభవేళ.. ఆధ్యాత్మిక శోభతో శ్రీ మంగళ కాళీపీఠం విరాజిల్లింది. అమ్మవారి ఆరాధనకు అత్యంత విశిష్టమైన ఈ పర్వదినా ల్లో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధ లతో ప్రారంభమయ్యాయి. తొలిరోజున ఆదిప రాశక్తి ఉగ్రస్వరూపమైన శ్రీ మహాకాళి అమ్మవా రిని విశేషంగా ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు, హో మ కార్యక్రమాలు నిర్వహించారు.

శరన్నవరాత్రులకు, దశమహావిద్యల ఆరాధనకు ఉన్న ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పేలా పీఠం లో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. శ్రీశ్రీశ్రీ ప రమేశ్వరానందగిరి స్వామీజీ వారి ఆధ్వర్యం లో పరమ గురుదేవులు మహా అవతార్ బాబాజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ మహాకాళిహోమం అ త్యంత భక్తిభావంతో నిర్వహించారు.

**లోకక్షేమం కోసం మహాకాళి హోమం**

ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని.. దేశం సుభిక్షంగా, సౌభాగ్యంతో వర్ధిల్లాలని సంకల్పిస్తూ శ్రీ మహాకాళి హోమాన్ని నిర్వహించారు. అమ్మవారి దివ్యశక్తిని స్మరిస్తూ నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.శరన్నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధించడం విశేషమైన ఆధ్యాత్మిక ప్రాధాన్య తను సంతరించుకుంది. దశమహావిద్యలలో మహాకాళి స్వరూపం శక్తి, పరాక్రమం, దుష్టశిక్ష ణకు ప్రతీకగా భక్తులచే పూజలందుకుంటుంది. అమ్మవారి కరుణాకటాక్షాలు సమస్త ప్రజలపై ప్రసరించాలని భక్తులు ప్రార్థించారు.



భక్తులకు ఆధ్యాత్మిక సందడి శ్రీ మంగళ కాళీపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో భక్తుల్లో భక్తిపారవశ్యం వెల్లివిరిసిం ది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. రానున్న నవరాత్రి రోజుల్లోనూ అమ్మ వారి ఆరాధన, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పీఠం ఆధ్యాత్మిక వైభవం కొనసాగనుంది.జగన్మాత శ్రీ మహాకాళి దివ్య కృపతో లోకమం తా శాంతి, సౌభాగ్యాలతో విరాజిల్లాలని.. స ర్వజనులూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ మంగళ కాళీపీఠం తరపున ఆకాంక్షించారు.

# కాఫీ తోట పనుల్లో గాయపడిన కార్మికుడికి పరామర్శ



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని చాపరాతిపాలెం కాలనీకి చెందిన రాట రవికుమార్ కాఫీ తోట పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పెదవలస పంచాయతీ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు కృష్ణారావు (వంశీ), జనసేన పార్టీ నాయకులు బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రవికుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయనకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెదవలస పంచాయతీ అధ్యక్షుడు విరోజి త్రిమూర్తులు, పీసా ఉపాధ్యక్షుడు దొరబాబు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

- కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి
- సీపీఎం మండల కార్యదర్శి ఏ. బుజ్జిబాబు




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ మండల కార్యదర్శి ఏ. బుజ్జిబాబు పిలుపునిచ్చారు. గూడెంకొత్తవీధిలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను వివరించి, ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని సూచించారు. అలాగే, కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు సత్యనారాయణ, కోర్ర బాలయ్య, బి. కోటేశ్వరరావు, మురళి, చంటిబాబు, కె. బోడయ్యపాడాల్ తదితరులు పాల్గొన్నారు.

# గున్నమామిడి వీధిలో సేవా కార్యక్రమం..60 మందికి దుస్తుల పంపిణీ



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని గున్నమామిడి వీధిలో జిల్లా క్రిస్టియన్ మైనారిటీ వైసీపీ అధ్యక్షుడు పాస్టర్ వసుపరి తిమోతి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలు, పెద్దలు కలిపి సుమారు 60 మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వంచుల మాజీ ఎంపీటీసీ జోరంగి సరస్వతి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభర్లకు మంచినీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలి

- కొండలు దాటి తాగునీరు తెచ్చుకుంటున్న గిరిజనులు..
- అధికారులకు గిరిజన విద్యార్థి సంఘం, గ్రామస్తుల విజ్ఞప్తి



**స్టాఫ్ రిపోర్టర్ గూడెం కొత్తవీధి /పెదబయలు, పెన్ పవర్, అక్టోబర్ 11:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా గిరిజన గ్రామాలకు కనీస మౌలిక వసతులు అందడం లేదని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద మాధవరావు, కుంభర్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పెదబయలు మండలం బొంగారం పంచాయతీ పరిధిలోని కుంభర్ల గ్రామానికి తాగునీరు, రహదారి సౌకర్యం కల్పించాలని ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామంలో మంచినీటి కొళాయిలు లేకపోవడంతో తాగునీటి కోసం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని ఊట గడ్డకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. కొండ ఎక్కి, దిగి నీటిని తీసుకురావడం గ్రామస్తులకు నిత్య సమస్యగా మారిందని పేర్కొన్నారు. గ్రామానికి రహదారి పనులు గతంలో ప్రారంభించినప్పటికీ మధ్యలోనే నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు, గర్భిణులను ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చినప్పుడు సుమారు మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల మేర కాలినడకన ప్రధాన రహదారికి చేరుకోవాల్సి వస్తోందని తెలిపారు. అత్యవసర సమయాల్లో ఈ పరిస్థితులు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు నిలిచిపోయిన రహదారి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే గ్రామస్తులను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ ప్రకటనలో గ్రామస్తులు బాలకృష్ణ, చంటిబాబు, చిన్నమ్మ, గణేష్, మార్త, సత్యనారాయణ, ప్రసాద్ రావు, సుమిత, మధు, సాయిరాం, చంటి, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను "ఆశా"లుగా గుర్తించాలి కనీస వేతనాలు రూ10,000లకు పెంచాలి




**సీపీఐ(ఎమ్) అల్లూరి జిల్లా కమిటీ సభ్యులు పి. లక్కు హెచ్చరిక**

**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 11:** గిరిజన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎమ్) అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ సభ్యులు పి. లక్కు డిమాండ్ ప్రభుత్వనికి, సంబంధిత అధికారులకు చేశారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను వెంటనే 'ఆశా' కార్యకర్తలుగా మార్పు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగత మూడు రోజుల పాటు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై రిలే నిరాహార దీక్షాలు చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే కాగా ఆయన రిలే నిరహార దీక్ష శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పి. లక్కు మాట్లాడుతూ.... సమాన పనికి అసమాన వేతనంఇవ్వాలని ,ఆశా కార్యకర్తలతో సమానంగా శ్రమిస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు నెలకు కేవలం రూ 4,000 మాత్రమే చెల్లించడం తీవ్ర అన్యాయమని, ఇది వారి శ్రమను దోచుకోవడమేనని మండిపడ్డారు. తక్షణమే వీరికి కనీస వేతనాన్ని రూ 10,000 కు పెంచాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పేదలు, గిరిజనుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలకడం తప్ప మరేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న హెల్త్ వర్కర్ల సమస్యల పరిష్కారంలో ఎందుకు వివక్ష చూపుతున్నారో అర్థం కాని పరిస్థితి అని నిలదీశారు. ఉన్నతాధికారులతో ప్రభుత్వం తక్షణమే చర్చలు జరిపి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను 'ఆశాలుగా' గుర్తిస్తున్నట్లు అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న ప్రతి కార్మికుడి కి సీపీఐ(ఎమ్) నిరంతరం అండగా ఉంటుందనీ అన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే కమ్యూనిటీ హెల్త్ వర్కర్లతో కలసి ప్రజా సంఘాలు, సీపీఐ(ఎమ్) ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ పార్వతమ్మ, నాగమణి, కాంతమ్మ, చిన్ని,కుమారి, ధనలక్ష్మి సంధ్య మద్దతు తెలిపిన వారిలో మెడికల్ అండ్ హెల్త్ జిల్లా అధ్యక్షులు వా. బాలయ్య, మహేష్ పాత్రుడు, ఆస్పత్రి శానిటేషన్ జిల్లా అధ్యక్షురాలు ముత్యాలమ్మ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# నవీకరించిన క్యూఆర్ కోడ్ సేవలు సద్వినియోగ పరుచుకోవాలి

**జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఆదేశాలు**

**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 11:** చీఫ్ జనరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు, నవీకరించిన క్యూఆర్ కోడ్‌ను సోమవారం దినపత్రికల్లో తప్పనిసరిగా ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టి. నిశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. నవీకరించిన క్యూఆర్ కోడ్‌ను సోమవారం నాటి పత్రికల్లో ప్రచురించేలా సంబంధిత పత్రికల ప్రతినిధులతో సమన్వయం చేసుకుని, అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూఆర్ కోడ్ ప్రచురణకు సంబంధించిన వివరాలను చీఫ్ జనరల్ ఆఫీసర్ సోమవారం సమీక్షించనున్న నేపథ్యంలో, ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రచురణలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు ఆదేశాలను తప్పనిసరిగా పాటించి, నవీకరించిన క్యూఆర్ కోడ్ పత్రికల్లో ప్రచురితమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రచురణ పూర్తయిన అనంతరం వివరాలను తెలియజేయాలని సూచించారు.




# అభివృద్ధి, సంక్షేమం చూసే ఓటు వేస్తారు...!



- కూటమి ప్రభుత్వంలో పోటీ చేసే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీ లను గెలిపించుకోవాలి.
- కొయ్యూరు టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు కార్యకర్తలకు పిలుపు

**పెన్ పవర్, అక్టోబర్ 11** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం చూసే ఓటు వేస్తారని దాని ద్వారా కూటమి అభ్యర్థులు ఎవరైనా గెలుస్తారని మండల టిడిపి కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. ఆదివారం మండలంలోని డౌనూరు సెగ్మెంట్లో కా ర్యకర్తలతో సమావేశం
ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా
మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ...

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూటమిలో టిడిపి. జనసేన. బిజెపి. ఎంపీటీసీ. జడ్పిటిసి. సర్పంచ్ అభ్యర్థులు ఎవరు పోటీ చేసిన అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని
పోటీ చేసే ఆశావాహులు ఎవరైనా ఉంటే కొయ్యూరు మండలం హెడ్ కోటర్లు పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి
అలాగే బిజెపి జనసేన నాయకులతో కలిసి మీటింగ్ ఏర్పాటు చేస్తారు ఆ మీటింగ్లో అప్లై చేసుకోవాలని అన్నారు
ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి. చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి. తోకల దేవి. మాజీ సర్పంచ్ పాడి దారబాబు. డౌనూరు యూనిట్ ఇంఛార్జి గరెంగి శ్రీను. రావణా పల్లి యూనిట్ ఇంఛార్జి లోత సింహాచలం. అంతాడ యూనిట్ ఇంచార్జి. సుంకరి బాలకృష్ణ. అల్లు బాలరాజు. రిటైర్డ్ ఉద్యోగి గొర్రె రమణ బాబు .మహిళా కార్యదర్శి కాకర కుమారి. రోభసింగి చిన్న. కూడా సతీశ్. బూత్ ఇంఛార్జి లు శిరీష. రాజు. వారా కొండలరావు. టీ . రమణ బాబు. డౌనూరు సురేష్. లక్ష్మణరావు. శ్రీను. నాగమణి. కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల వేళకొయ్యూరులో ఆధ్యాత్మిక శోభ...!

**భక్తిశ్రద్ధలతో గరగరల ఊరేగింపు ప్రారంభం**

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 11:** సృష్టిలోని సర్వశక్తికి, ధైర్యానికి, ధర్మ విజయానికి ప్రతీక అయిన జగన్మాత శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కొయ్యూరు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారిపై అపారమైన భక్తివిశ్వాసాలతో భవానీలు, భక్తులు సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఇంటి నుంచి గ్రామ సంప్రదాయం ప్రకారం గరగరల ఊరేగింపును ప్రారంభించారు. భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ గరగరలతో ఆలయం వరకు ఊరేగింపుగా సాగుతూ అమ్మవారికి భక్తిపూర్వకంగా మొక్కులు సమర్పించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, జగన్మాత శ్రీ దుర్గాదేవి కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ



ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. తరతరాలుగా కొనసాగుతున్న గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ, భక్తి భావాన్ని చాటిచెప్పే ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక ఐక్యతను, భక్తిపారవశ్యాన్ని ప్రతిబింబించాయి. జగన్మాత శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

## ఆర్.వి. నగర్ చర్చిలో ఆధ్యాత్మిక సందడి.. బిషప్ పద్మాకర్ రావు దంపతులకు ఘన సన్మానం



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం ఆర్.వి. నగర్ గ్రామంలోని యూసీఐఎం చర్చిలో పాస్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ప్రధాన దైవజనులు రెవరెండ్ బిషప్ పద్మాకర్ రావు దంపతులతో పాటు పలువురు పాస్టర్లను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. దైవజనులకు శాలువాలు కప్పి, పూలమాలలు, పూలగుత్తులు అందజేసి అభినందనలు తెలిపారు. దైవసేవలో, చర్చి పరిచర్యలో పాస్టర్లు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. సమాజంలో ఆధ్యాత్మిక విలువల పెంపొందింపునకు దైవజనులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, ఉపాధ్యాయులు, మాస్టర్లు, పత్రికా విలేకరులు, సంఘ సభ్యులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవజనులకు పాస్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

# మహిళల భద్రత మనందరి బాధ్యత...!

- నేరాల కట్టడికి సమాజమంతా ఏకంకావాలి...
- ఆపరేషన్ త్రిశూల్‌లో కొయ్యూరు పోలీసుల పిలుపు



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 11:** మహిళల భద్రత మన అందరి బాధ్యత, మహిళల చట్టాలను గౌరవించి బాధ్యత మనందరిపై ఉందని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా కొయ్యూరు వారపు సంతలో కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు, ఎస్ఐ పి. కిషోర్ వర్మ ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ త్రిశూల్ లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరిస్తూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల భద్రతపై ప్రత్యేకంగా స్పందిస్తూ, "మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. మనందరి సామాజిక బాధ్యత. మనమందరం కలిసికట్టుగా మహిళలకు భద్రతపై భరోసా కల్పిద్దాం. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలి. మహిళలు భయం లేకుండా, ఆత్మగౌరవంతో సమాజంలో జీవించేలా మనమంతా కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. అలాగే, ఆపరేషన్ త్రిశూల్ లక్ష్యాలు, సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఆటోలకు ఆపరేషన్ త్రిశూల్ అవగాహన పోస్టర్లను అతికించారు. ఆటోల ద్వారా ప్రయాణించే ప్రజలకు, రహదారులపై వెళ్లే వారికి ఈ పోస్టర్లు కనిపించడం ద్వారా మహిళల భద్రత, రహదారి భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, మహిళలపై వేధింపులు లేదా ఇతర నేరాలు జరిగినప్పుడు బాధితులకు అండగా నిలిచి పోలీసులకు సమాచారం అందించాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.

"మహిళల భద్రత మనందరి బాధ్యత.. నేరాల నియంత్రణ మనందరి సంకల్పం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ఆపరేషన్ త్రిశూల్‌లో భాగస్వాములై సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కొయ్యూరు పోలీసులు పిలుపునిచ్చారు.ం

# నేడు జరిగే పిజిఆర్ఎస్ వాయిదా...!

- కొయ్యూరు ఎంపీడీవో ప్రసాదరావు వెల్లడి




**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 11 :** నేడు మండలంలో వెలగల పాలెం పంచాయితీ జరిగే పిజిఆర్ఎస్ వాయిదా పడినట్లు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా వేదికకు పిజిఆర్ఎస్ వచ్చేవాళ్లు తప్పనిసరిగా ఈ విషయాన్ని అర్థం చేసుకోగలరని ఆయన తెలిపారు. ఎన్నికల అనంతరం యధావిధిగా ఈ పి జి ఆర్ ఎస్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ‘అడవి తల్లి బాట 2.0’ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్

## రంపచోడవరంలో ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన డాక్టర్ వంపూరు గంగులయ్య

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, అక్టోబర్ 11:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదివారం రంపచోడవరం నియోజకవర్గ పర్యటనకు విచ్చేశారు. ‘అడవి తల్లి బాట 2.0’ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్, అరకు పార్లమెంట్ మరియు పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య స్వాగతం పలికారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం, విద్యా రంగానికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యతనిచ్చే ‘అడవి తల్లి బాట 2.0’ కార్యక్రమం నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన వారిలో డాక్టర్ వంపూరు గంగులయ్య ప్రత్యేకంగా నిలిచారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఆయనకు గిరిజన ప్రజల తరఫున డాక్టర్ వంప్నరీరు గంగులయ్య కృతజ్ఞతలు తెలిపారు.



## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అరకు ఎంపీ

- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడిన అరకు ఎంపీ, అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ.
- నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన సురేష్ కుటుంబ సభ్యులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 11.**కార్యకర్త ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన నాయకత్వం, కష్టకాలంలో పలకరించి ధైర్యం చెప్పడమే నిజమైన మానవత్వం. గతవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నంలోని కేజీహెచ్ చికిత్స పొందుతున్న వైసిపి నాయకుడు నాయకం సురేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి, అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చెట్టి వినయ్, వికాస్ మానవత్వంతో స్పందించారు. అరకు ఎంపీ విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ కేజీహెచ్ వైద్యులతో మాట్లాడి సురేష్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మెరుగైన వైద్యం అందించడంతో పాటు చికిత్స వేగవంతం చేయాలని వైద్యులకు సూచించినట్లు పూర్ణరావు తెలిపారు. అరకు ఎంపీ స్పందన పట్ల కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగిందని, ఆపద సమయంలో నాయకులు చూపించిన ఆప్యాయత, అభిమానం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ సురేష్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వైసిపి శ్రేణులకు ఐడి కార్డుల పంపిణీ

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి.
- బుంగాపుట్టు పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కొర్ర సీతారాం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 11.**మండలంలోని బుంగాపుట్టు పంచాయితీలో వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించి వైసిపి ఐడి కార్డులు పంపిణీ చేసినట్లు బుంగాపుట్టు పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ కొర్ర సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాటి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో 28 మంది వైసీపీ కార్యకర్తలకు ఐడి కార్డులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు జర్రెల సుఖదేవ్, కొర్ర గోపాల్, వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సురక్షిత సమాజం కోసమే ‘ఆపరేషన్ త్రిశూల్’.




**నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకం.**

**ఎస్ఐ వీరబాబు.**

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబరు 11.**నేరాల నియంత్రణ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆపరేషన్ త్రిశూల్’ కార్యక్రమం చింతపల్లి మండలంలో ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. చింతపల్లి ఎస్ఐ జి. వీరబాబు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా జరిగిన సదస్సులో ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ.. సమాజంలో ప్రధానంగా వేధిస్తున్న రుగ్మతలను ఉక్కుపాదంతో అణచివేసేందుకు ఉద్దేశించిందే ఈ ‘ఆపరేషన్ త్రిశూల్’ అని, రహదారి భద్రత, మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ప్రజలంతా రహదారి భద్రతా నియమాలను విధిగా పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవచ్చని సూచించారు. మైనర్ బాలబాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వారి పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా ఉపేక్షించకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆపద సమయంలో డయల్ 100 లేదా దిశ యాప్‌ను ఉపయోగించి పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ హితవు పలికారు. వాటి వల్ల కలిగే అనర్థాలను గుర్తించాలని, క్షణికావేశంలో మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయాలకు, రవాణాకు పాల్పడినా, అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరబాబు ఈ సందర్భంగా హెచ్చరించారు. సమాజంలో నేరాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బారులో కొట్లాట ఒకరికి తీవ్ర గాయాలు ముగ్గురిని అదుపులో తీసుకున్న పోలీసులు






- ఆరిలోవ ఆఖరి బస్టాప్ కాదు.. రౌడీల అడ్డా - మందుబాబుల ఆగడాలతో వణికిపోతున్న ప్రజలు!
- ఎక్సైజ్,పోలీసుల నిర్లక్ష్యంతో 24ఇ-7 మద్యం ఏరులు - మద్యం మత్తులో కొట్లాట,ఒకరికి తీవ్ర గాయాలు
- ఆరిలోవ లో ముందే వచ్చిన ఎన్నికల సందడి ఇక మందుబాబులకు పండగే!
- మందుబాబుల గ్లాసుల గలగలలు - బార్ లకు కాసుల గలగలలు!

**విశాఖ తూర్పు,పెన్ పవర్, అక్టోబర్ 11:** ఆరిలోవ ఆఖరి బస్టాప్ ఇప్పుడు బస్టాప్ లా లేదు, రౌడీల అడ్డాగా మారింది. ఇక్కడ ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ వల్ల ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఇక్కడ 24 గంటలు మద్యం ఏరులై పారుతోంది. ఆదివారం జరిగిన భీకర కొట్లాటతో ప్రజల భయం మరింత పెరిగింది. శ్రీకాంత్ నగర్ పార్వతి నగర్ డబుల్ రోడ్డు వద్ద అదే పరిస్థితి.ఆదివారం బార్ లో మద్యం మత్తులో కొట్టుకోవడంతో ఒకరికి తలపై తీవ్ర గాయమై రక్తపు మడుగులో పడ్డాడు. ఆరిలోవ పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఒక్కరోజు సంఘటన కాదు, నిత్యం ఇదే తంతు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణం:**

సమయపాలన అనేది ఈ బార్ వద్ద లేనే లేదు. ఉదయం నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.ఎక్సైజ్ శాఖ తూతూ మంత్రంగా దాడులు చేసి వెళ్లిపోతోంది. రాజకీయ అండతోనే ఈ దందా నడుస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.




**పోలీస్ పెట్రోలింగ్ లేదు - రౌడీ మూకలు, గంజాయి బ్యాచ్ ల వీరంగం:**

ఆరిలోవ అవుట్ పోస్ట్ ఉన్నా పెట్రోలింగ్ లేదు.బార్ చుట్టూ మందుబాబులు,గంజాయి బ్యాచ్ లు చేరుతున్నారు. పోలీసుల హెచ్చరికలను లెక్క చేయడం లేదు. రోడ్లపై, బస్టాప్ లో బహిరంగంగా మద్యం తాగుతూ,మత్తులో వాహనాలు నడుపుతూ హల్ చల్ చేస్తున్నారు. దీంతో విద్యార్థులు, మహిళలు,తెల్లవారి లేదా సాయంత్రం వేళలలో దేవాలయాలకు పూజలు నిమిత్తం వెళుతూ ఉంటారు.ప్రయాణికులు ఈ దారిలో వెళ్లాలంటేనే భయపడుతున్నారు.గుడి-బడి మధ్యలో ఈ బార్ ఉంది. చుట్టూ నూకాలమ్మ, పోలమాంబ, కన్యకా పరమేశ్వరి ,కనకమహాలక్ష్మి ఆలయాలు,రామాలయం శివాలయం జగన్నాథ స్వామి, శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం,మసీదు, క్రిస్టియన్, జీవీఎంసీ కళ్యాణ మండపాలు,ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు ఉన్నా పట్టించుకునే నాథుడే లేదు.

**ప్రజల డిమాండ్:**

మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి.ఆరిలోవలో పోలీస్ సిబ్బందిని పెంచి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని. రౌడీ మూకలు,గంజాయి బ్యాచ్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమయపాలన పాటించని బార్ లైసెన్స్ రద్దు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## అధిష్టానం నమ్మకాన్ని నిలబెడతా.. పాడేరులో జనసేన బలోపేతమే నా లక్ష్యం

- పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త గొర్లే వీర వెంకట్,



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గ త్రీమెన్ కమిటీ సమన్వయకర్తగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని గొర్లే వీర వెంకట్ తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో, అంకితభావంతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించడంలో ప్రోత్సాహం అందించిన రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన సమన్వయ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వీర వెంకట్ వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణుల మధ్య ఐక్యతను పెంపొందించడం, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం సాధించడం, పార్టీ అధిష్టానం నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టి కృషి అవసరమని, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు.పార్టీ సిద్ధాంతాలు, అధిష్టానం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గొర్లే వీర వెంకట్ స్పష్టం చేశారు.

## అధిష్టానం నమ్మకాన్ని నిలబెడతా.. జనసేన అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తా

నిర్వాహక దళ్ సభ్యుడు సుర్ల వీరేంద్ర కుమార్




**చింత పల్లి, పెన్ పవర్, అక్టోబర్ 11:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పాడేరు నియోజకవర్గ స్థానిక కో-ఆర్డినేషన్ కమిటీ నిర్వాహక దళ్ సభ్యునిగా తనను నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సుర్ల వీరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని పేర్కొన్నారు.పార్టీ అధిష్టానం ఇచ్చే ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సుర్ల వీరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.

## హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన పోలీసు అధికారులు....

- ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ప్రజలు సహకరించాలి..
- నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ...




**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 11):** రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా నాతవరం మండలంలోని హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లైన జిల్లేడు పూడి, చెర్లోపాలెం, డి. ఎర్రవరం గ్రామాల్లో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ఐ వై. తారకేశ్వరరావు ఆదివారం తనిఖీలు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు చెర్లోపాలెం, జిల్లేడు పూడి గ్రామాల్లో త్రిశూల్ అవగాహన సమావేశాలు నిర్వహించి మహిళల భద్రత, రహదారి భద్రత, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా చెర్లోపాలెం ఎంపీయూపీ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 42 మంది విద్యార్థులకు ఎన్నారై ఫౌండేషన్ తరఫున లెక్కల సన్యాసినాయుడు, లెక్కల సుబ్బలక్ష్మి చేతుల మీదుగా వివిధ రంగుల టీ-షర్టులను పంపిణీ చేశారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## ఘనంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో

**శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం**




**విశాఖ దక్షిణం,పెన్ పవర్, అక్టోబర్ 11:** శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గంటలకు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ పూజకు విశాఖపట్నానికి చెందిన ఉభయ దాత కరుటూరి సూర్య భాస్కరరావు వ్యవహరించారు. అమ్మవారి అలంకరణకు సౌ త్ ఇండియా షాపింగ్ మాల్, లక్కీ షాపింగ్ మా ల్, విశాఖపట్నం వారు చీరలను సమర్పించారు.దఅక్టోబర్ 12 అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికా రి కె. శోభారాణి, దేవస్థానం చైర్మన్ కందుల నాగరాజు, ధర్మకర్తలు సి.హెచ్. మంజుల, టి. వేణికుమారి,ఎస్. రామారావు,టి. నాగమణి, పర్యవేక్షకులు ఎం.వి. రమణ, ఏఈ కె.ఎస్.ఎన్. మూర్తి, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనలోనూ గిరిజన బాధితుడి వైద్యంపై

- ఎంపీ తనూజారాణి తక్షణ స్పందన
- కేజీహెచ్ సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచన



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 11 :** విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ గిరిజన ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ అరకు ఎంపీ డా. గుమ్మ తనూజారాణి బాధితుడికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

ముంచంగిపుట్టు మండలం జర్రెల పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాయకం భాగ్యవతి భర్త, వైసీపీ సీనియర్ నాయకుడు నాయకం నేత సు రేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కుడి చేయి, కుడి కాలు విరగడంతో ప్రస్తుతం విశాఖపట్నం లోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు న్నారు.సురేష్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపీ డా. గుమ్మ తనూజారాణి, ఐక్యరాజ్యసమి తి సమావేశాల నిమిత్తం విదేశీ పర్యటనలో ఉ న్నప్పటికీ వెంటనే స్పందించారు. కేజీహెచ్ సూప రింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు.అంతేకాకుండా, తన వ్యక్తిగత కార్యదర్శి కాతారి ప్రశాంత్‌ను ఆసుపత్రికి వెళ్లి బాధితుడికి అందుతున్న వైద్య సేవలను దగ్గరుండి పర్యవే క్షించాలని ఆదేశించారు.

బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్న ఎంపీ డా. గుమ్మ తనూజారాణికి, వైసీపీ యువనేత చెట్టి వినయ్‌కు బాధిత కు టుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీల అణచివేయడమే గొడ్డలి పార్టీ ఎజెండా

**-స్థానిక సంస్థ ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లకు కుటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ప్రసాదుల**




**గాజువాక :పెన్ పవర్,అక్టోబర్ 11 :**జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపుమేరకు గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ నాయకుల ఆత్మీయ సమావేశం నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశంనిర్వహించారు . బీసీ రిజర్వేషన్లను పేరుతో గొడ్డలి పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలు అడ్డుకోవాలని కేసులు మరియు కుట్రలు చేస్తున్నారని , కూటమి ప్రభుత్వము 34 శాతం రిజర్వేషన్లు బీసీలకు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రకటించిన వర్మాల నుంచి తమ అనుచరులతో కేసులు వేస్తూ రిజర్వేషన్ అడ్డుకోవాలని చూస్తున్నారు వైకాపా బీసీ వ్యతిరేకి కుట్రలను ప్రజాక్షేత్రం ఎండగట్టాలని ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమావేశం లో గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కమిటీ తమిరిశివప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు పప్పు రాజారావు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన విజయ్ కుమార్, వార్డ్ అధ్యక్షుడు కర్రీ దశంద్ర,సింగూర్ ఆనంత్ , వియ్యపు కొండబాబు, బైపిల్లి గాంధీ, సింగంపల్లి దేవుడు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సత్య రావు, వెంకట్రావు టిడిపి నాయకులు పెంటకోట శంకర్రావు, దాట్ల శ్రీనివాసరాజు, నంబర్ దేవుడు, లకోజ్ దేవి,స్వర్ణ పూడి రంబాయి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల అనుభవాలే భావితరాలకు మార్గదర్శకం




- రిటైర్డ్ ఉద్యోగుల సేవలను అక్షరబద్ధం చేసేందుకు సావనీర్ రూపకల్పన
- విశ్రాంత అదనపు సంచాలకులు ఎ.ఎల్. కిష్మత్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 11 :**సమాచార పౌర సంబంధాల శాఖలో దశాబ్దాల పాటు పనిచేసిన ఉద్యోగుల అనుభవాలు, సేవ లు ఎంతో విలువైనవని, వాటిని భవిష్యత్ తరా లకు అందించడం ద్వారా కొత్త ఉద్యోగులకు మా ర్గదర్శనం చేయవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమా చార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు, విశ్రాంత అదనపు సం చాలకులు ఎ.ఎల్. కిష్మత్ కుమార్ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన తరానికి శిక్షణ అందిం చేందుకు అవసరమైన కార్యక్రమాలను చేపట్టా లని సూచించారు.ద్వారకానగర్‌లోని పెన్షనర్స్ భవనంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల ప్రాంతీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాచార రంగంలో విశ్రాంత ఉద్యోగులు సంపాదించిన అపారమైన అనుభ వాన్ని సమాజ హితం కోసం వినియోగించుకోవా లని, రాబోయే తరాలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### సీనియర్ ఉద్యోగుల అనుభవాలతో సావనీర్

విశ్రాంత ఉద్యోగుల అనుభవాలు, శాఖకు వారు అందించిన సేవలను భద్రపరిచి భవిష్యత్ తరా లకు అందించేందుకు ప్రత్యేక సావనీర్‌ను రూ పొందించాలని కిష్మత్ కుమార్ సూచించారు. ఇందులో సీనియర్ ఉద్యోగులు కె. రాజబాబు, పి. గోవిందరావు, ఆర్. త్యాగరాజు, శిష్టా నాగేశ్వ రరావు తదితరుల అనుభవాలను వ్యాసాల రూపంలో పొందుపరచాలని తెలిపారు. శాఖలో వారు ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయా లు, అనుసరించిన విధానాలు నూతన ఉద్యోగు లకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నా రు.సంఘ అభివృద్ధిపై నివేదిక

సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె. జయరావు సంఘ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణకు సం బంధించిన వార్షిక నివేదికను సభ ముందు ఉం చారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం రా ష్ట్ర స్థాయిలో సంఘం చేపడుతున్న కార్యక్రమా లను వివరించారు. అనంతరం జోనల్ కమిటీ ప్రతినిధులు ప్రాంతీయ నివేదికలను సమర్పిం చి, స్థానికంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమ స్యలను, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సంఘం ఆధ్వర్యంలో త్వరలో ప్రచురించనున్న సావనీర్ రూపకల్పన, పుస్తక ప్రచురణ, అందు లో పొందుపరచాల్సిన అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీని యర్ సభ్యులు పలు విలువైన సూచనలు చేశా రు. సంఘ నిధుల వినియోగం, సభ్యత్వ రుసు ములు, భవిష్యత్ సంక్షేమ కార్యక్రమాలకు అవ సరమైన ఆర్థిక వనరుల సమీకరణపై పలు తీ ర్మానాలు చేశారు.

### విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం

సమాచార శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సంఘం తరఫున ఘనంగా సత్కరించి, అసోసి యేషన్‌లోకి ఆహ్వానించారు. అలాగే జీవితంలో ఎక్కువ భాగాన్ని శాఖకు, సమాజానికి సేవలం దించడంలో గడిపిన 70 ఏళ్ళు పైబడిన సీనియర్ విశ్రాంత ఉద్యోగులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు.సమాచార రంగంలో తమకున్న దశాబ్దాల అనుభవాన్ని సమాజ హితం కోసం వినియోగించుకోవడంతో పాటు, భవిష్యత్ తరా లకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాల ను సంఘం ఆధ్వర్యంలో చేపట్టాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.దశాబ్దాల పాటు శాఖ లో కలిసి పనిచేసిన సహచరులను కలుసుకోవ డం పట్ల సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమావేశం పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతో పాటు, సంఘ భవిష్యత్ కార్యా చరణకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలిచింది.

### పలువురు ప్రముఖుల పాల్గొనడం

ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె. జయరా వు, జనరల్ సెక్రటరీ పి. వెంకటప్పారావు, వి. మణిరామ్, పి. గోవిందరావు, పి.ఎస్. ప్రసాదరా వు, త్యాగరాజు, పి. వెంకట అప్పారావు, టీవీఎ స్ రాజు, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి. డి. ప్రసాదరావు, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కె. సదారావు, కమిషనరే ట్ డిప్యూటీ డైరెక్టర్ డి. రమేష్ తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు.

విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున, ఐ. కాశయ్య, జి. వెంకటేశ్వరరావు, బి. పిచ్చయ్య, ఆనందరావు, డి. సాయిబాబా తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# 90వ వార్డులో లంక యువసేన ఆత్మీయ సమావేశం

- వార్డులో లంక యువసేన జోరు
- లంకలతకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ-పాదయాత్ర
- జనసేన టికెట్ ఇస్తే గెలిచి పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా అందిస్తా: లంక లత



**గాజువాక:పెన్ పవర్ ,అక్టోబర్ 11** నూతనంగా ఏర్పడిన 90వ వార్డులో రాజకీయ సందడి మొదలైంది. లంక యువసేన ఆధ్వర్యంలో బీసీ రోడ్డులోని జిల్లేడుమూడి కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఆత్మీయ సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి వార్డు మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై లంకలతకు తమ మద్దతును ప్రకటించారు.లంక లత ఎన్నికల్లో నిలవాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ లంక యువసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లంక యువసేన యువత, వార్డు ప్రజలతో కలిసి మాజీ కౌన్సిలర్, జనసేన నాయకురాలు లంకలత పాదయాత్రగా ఆత్మీయ సమావేశానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా లంక యువసేన యువత మాట్లాడుతూ 90వ వార్డులో లంకలత బలమైన నాయకురాలిగా ప్రజలతో మమేకమై పనిచేశారని, ఆమె ఎన్నికల బరిలో నిలిస్తే గెలిపించే బాధ్యతను తాము తీసుకుంటామని స్పష్టం చేశారు. జనసేన పార్టీ తరఫున లంకలతకు అవకాశం కల్పించాలని కోరుతూ పార్టీ అధిష్ఠానానికి తమ ఆకాంక్షను తెలియజేశారు.వార్డు ప్రజలు కూడా లంకలత పోటీ చేయాలని కోరారు.నా రాజకీయ ఎదుగుదలకు లంక యువసేన పునాది అన్నారు . తన రాజకీయ ప్రయాణానికి, ఎదుగుదలకు లంక యువసేన యువతే బలమైన పునాది అని అన్నారు. తనపై వార్డు ప్రజలు, యువత చూపిస్తున్న ఆదరాభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.లంక యువసేన, వార్డు ప్రజల అభీష్టం మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని నిశ్చయించుకున్నాను. పదవి కోసం కాదు.. ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లో ముందుకు సాగుతున్నాను అని లంక లత అన్నారు.కరోనా సమయంలో ప్రజలకు మాస్కులు, కూరగాయలు, బ్లీచింగ్ వంటి అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు వెయ్యి ఓట్లు సాధించడం ప్రజల్లో తనకు ఉన్న ఆదరణకు నిదర్శనమని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాంతంలో జనసేన జెండాను ఎగురవేసిన తొలి మహిళగా తాను నిలిచానని లంకలత అన్నారు. ప్రజలతో నిరంతరం ఉంటూ, కష్టకాలంలో అండగా నిలిచిన నాయకత్వానికి ప్రజలే బలం. 90వ వార్డులో జనసేన విజయానికి నేను బలమైన అభ్యర్థిగా నిలబడగలను అని ధీమా వ్యక్తం చేశారు.

మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పవన్ కళ్యాణ్ అవకాశం ఇస్తారని నమ్మకం అన్నారు . జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని, అదే నమ్మకంతో పార్టీ తనకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారజనసేన పార్టీ నాకు అవకాశం ఇస్తే.. టీడీపీ, బీజేపీతో కలిసి కూటమి అభ్యర్థిగా 90వ వార్డులో విజయం సాధించి ఆ విజయాన్ని మా అధినేత పవన్ కళ్యాణ్‌కు బహుమతిగా అందిస్తా” అని లంకలత స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోవింద్,సాయి,కాలేపు సాయి, సాయి,సంతు,శ్రీను లంక యువ సేన యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వీఐఐటీ దువ్వాడలో సమర్థ 24 గంటల హ్యాకథాన్- 1,064 మంది విద్యార్థుల భాగస్వామ్యం



**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,అక్టోబర్ 11** దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 10, 11 తేదీల్లో సమర్థ -- 24 గంటల హ్యాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1,064 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత, సమష్టి కృషితో వినూత్న ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా అభివృద్ధి చేసేందుకు ఈ హ్యాకథాన్ విద్యార్థులకు చక్కని వేదికగా నిలిచింది.

నూతన ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగే నైపుణ్యాలు, పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సమన్వయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నైరాస్, దిబస్‌స్టాండ్ డాట్ కామ్, క్లౌడ్లీ, నెక్స్ట్‌మూవ్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు దశల్లో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. తొలుత సమస్య గుర్తింపు, ఆలోచనలో కొత్తదనం, పరిష్కార విధానం, సమాజంపై చూపగల ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆన్‌లైన్‌లో ఆలోచనలను పరిశీలించారు. అనంతరం ఉత్తమంగా నిలిచిన 100 జట్లను 24 గంటల హ్యాకథాన్‌కు ఎంపిక చేశారు. ఈ సమయంలో విద్యార్థులు తమ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నమూనాలను రూపొందించి, మూడు సమీక్షా దశల్లో వాటి పురోగతిని వివరించారు. నిపుణుల సూచనలు, సలహాల ఆధారంగా తమ పరిష్కారాలను మరింత మెరుగుపరుచుకున్నారు.ఈ హ్యాకథాన్‌లో ఐదు ప్రధాన అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించారు. అవి ఏజెంటిక్ కృత్రిమ మేధ ఆధారిత ప్రయాణ సాంకేతికత, విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు, బ్రాండ్ మార్కెటింగ్, ప్రయాణ సాంకేతిక సాఫ్ట్‌వేర్ మెరుగుదల, జోన్ ఆధారిత సమాజ అవసరాల కోసం అనువర్తనాలు. ఈ అంశాలు వాస్తవ ప్రపంచ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు విద్యార్థులను ప్రోత్సహించాయి. ముఖ్యంగా, మొదటి పది జట్లకు పరిశ్రమల ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు జరిపే అవకాశం కల్పించడంతోపాటు, నిపుణులతో పరిచయాలు పెంపొందించుకోవడానికి, ఇంటర్న్‌షిప్ అవకాశాలను పొందేందుకు వేదిక కల్పించారు.

ఈ కార్యక్రమానికి నైరాస్ వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, దిబస్‌స్టాండ్ డాట్ కామ్ సహ వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె. పవన్ సాయి, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శాస్త్రవేత్త డి. నాగ చంద్ర తేజ, క్లౌడ్లీ మానవ వనరుల విభాగ ప్రతినిధి శశాంక్, క్లౌడ్లీకి చెందిన ఎం. చైతన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు, ఆచరణాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సహకారం ఎంతో అవసరమని వారి భాగస్వామ్యం తెలియజేసింది.పోటీల్లో వీఐఐటీ దువ్వాడకు చెందిన తన్నా దుష్యంత్ మరియు బృందం ప్రాతినిధ్యం వహించిన టీమ్ ఫోర్ బ్రెయిన్‌రాట్స్ ప్రథమ బహుమతి సాధించింది. గాయత్రి విద్యా పరిషత్‌కు చెందిన పి. చైతన్య మరియు బృందం ప్రాతినిధ్యం వహించిన టీమ్ స్పైడీ ద్వితీయ బహుమతి గెలుచుకుంది. రఘు కళాశాలకు చెందిన నంబారు భరత్ నాగ సాయి మరియు బృందం ప్రాతినిధ్యం వహించిన టీమ్ స్పియర్ హెడ్స్ తృతీయ బహుమతి సాధించింది. వినూత్న ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలు, సమష్టి కృషితో ప్రతిభ కనబరిచిన విజేతలను నిర్వాహకులు అభినందించారు.ఈ సందర్భంగా వీఐఐటీ ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదనరావు, సీఎస్ఈ విభాగాధిపతి శ్రీ దినేష్ రెడ్డి, డా. మోహన్ మోహంతి ఈ కార్యక్రమాన్ని అభినందించారు. హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ సాంకేతిక సామర్థ్యాలను మరింత పెంపొందించుకోవాలని, సృజనాత్మకంగా ఆలోచించాలని, సమాజం మరియు పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని సూచించారు.సమర్థ 24 గంటల హ్యాకథాన్ ద్వారా వీఐఐటీ దువ్వాడ ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగే నైపుణ్యాలు, అనుభవాధారిత అభ్యసనం, పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సమన్వయాన్ని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోగల నిపుణులుగా, సాంకేతిక రంగంలో నాయకులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది.

# పార్వతీపురం సమన్వయ కమిటీలో గంటా చంద్రమకు చోటు

## స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ నిర్వాహక దళ సభ్యురాలిగా నియామకం



**పార్వతీపురం మన్యం, పెన్ పవర్ ప్రతినిధి, అక్టోబర్ 11:**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పార్వతీపురం నియోజకవర్గ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ నిర్వాహక దళ సభ్యురాలిగా నర్సిపురానికి చెందిన జనసేన కార్యకర్త గంటా చంద్రమ నియమితులయ్యారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించి, ఆ వివరాలను పార్లమెంట్ సమన్వయ కమిటీకి అందించేందుకు జనసేన పార్టీ ఈ కమిటీలను ఏర్పాటు చేసింది.

**క్షేత్రస్థాయి సమాచార సేకరణకు ప్రాధాన్యం**

స్థానిక ఎన్నికల సన్నాహాల్లో భాగంగా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి, పార్టీకి అవసరమైన సమాచారాన్ని సేకరించడం ఈ కమిటీల ప్రధాన ఉద్దేశం. క్షేత్రస్థాయిలో అందిన సమాచారాన్ని సమన్వయ కమిటీ ద్వారా ఉన్నతస్థాయి నాయకత్వానికి చేరవేయనున్నారు. ఈ నేపథ్యంలో గంటా చంద్రమకు కీలకమైన బాధ్యతలు అప్పగించారు.

**పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు**

తనకు ఈ బాధ్యతను అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు గంటా చంద్రమ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ సమన్వయకర్తలకు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ స్థానిక ఎన్నికల సన్నాహాల్లో చురుకుగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

## ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌కు 'ఫార్మా రత్న' అవార్డు

**ఫార్మసీ విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపు**



**గండేపల్లి, పెన్ పవర్,అక్టోబర్ 11:** సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్ ఫార్మసీ విద్యారంగంలో అందించిన విశిష్ట సేవలు, అసాధారణ అంకితభావం, అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీ.సీ.ఐ.) ప్రతిష్ఠాత్మక 'ఫార్మా రత్న' అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి వెల్లడించారు.
విద్యార్థుల అభ్యున్నతికి, ఫార్మసీ వృత్తి అభివృద్ధికి డా. రవిశంకర్ అందించిన సేవలకు ఈ పురస్కారం నిదర్శనమని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సాధించిన ఈ ఘనత ఆదిత్య విద్యాసంస్థలకు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 27, 2026, మంగళవారం న్యూఢిల్లీలోని నౌరోజీ నగర్‌లో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని పీ.సీ.ఐ. కార్యాలయంలో నిర్వహించనున్న అధికారిక సన్మాన కార్యక్రమంలో డా. రవిశంకర్ ఈ అవార్డును అందుకోనున్నారు.ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డితో పాటు విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డా. రవిశంకర్‌కు అభినందనలు తెలియజేశారు.

## నేడు ప్రత్తిపాడులో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలి.

**ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు**



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, అక్టోబర్,11:** నేడు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో నిర్వహించే ధర్నా ను జయప్రదం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉమ్మడి వెంకట్రావు పిలుపునిచ్చారు. కేంద్ర మాజీ మంత్రి,సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు ఎం ఎం పల్లంరాజు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు సూచనల మేరకు ఓట్లను అక్రమంగా తొలగించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనే ప్రధాన డిమాండ్ తో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నియోజకవర్గ కేందమైన ప్రత్తిపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మిడి వెంకట్రావు పిలుపునిచ్చారు.

## జగ్గంపేటలో రాయల్ ఫ్యాషన్ 3వ బ్రాంచ్ ఘన ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 11:** కాకినాడ జిల్లా జగ్గంపేటలో రాయల్ ఫ్యాషన్ మెన్స్ వేర్ మూడవ బ్రాంచ్ ఆదివారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. జగ్గంపేట బాబు జగజీవన్ రామ్ కాలనీలో ఆదివారం ఉదయం నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బ్రాంచ్ ను శరవణ మొబైల్స్ అండ్ ఫర్నిచర్ అధినేత బొండా శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని చిన్న మాట్లాడుతూ, 2020లో మొదటి బ్రాంచ్ ప్రారంభించామని, ప్రజల ఆదరణతోనే ఇప్పుడు మూడవ బ్రాంచ్ వరకు ఎదిగామని తెలిపారు. తన వ్యాపార అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, తక్కువ ధరకే బ్రాండెడ్ మెన్స్ వేర్ దుస్తులను అందిస్తామని తెలిపారు.

## జగ్గంపేటలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రు లు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 11:** జగ్గంపేట మండలంలో దుర్గమ్మ శరన్నవరాత్రులు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి మండపాన్ని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం జగ్గంపేట గ్రామదేవత శ్రీ రావులమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట మండల తెలుగుదేశం అధ్యక్షులు జీను మణి బాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయి సాయి, బూత్ కన్వీనర్ బందారు నాని, కొత్త ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యా విజ్ఞాన యాత్ర కు శంఖవరం ప్రభుత్వ హైస్కూలు విద్యార్థుల .....




**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 11:-** పీఎం పర్వత సత్య నారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శంఖవరం విద్యార్థులకు విద్యా విజ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రకృతి పట్ల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో విద్యా విహార యాత్రను నిర్వహించారు. ఈ విద్యా యాత్రను పర్వత సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 160 మంది బాల బాలికలు, 16 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రయాణ సౌకర్యార్థం మూడు బస్సులను ఏర్పాటు చేశారు. ఈ యాత్రకు జీహెచ్ఎం బొమ్మిశెట్టి జగ్గారావు దిశానిర్దేశం చేశారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు కాకినాడలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించి వివిధ ఇంజినీరింగ్ విభాగాలు, సాంకేతిక విద్య, ఇంజినీరింగ్ రంగంలోని అవకాశాల గురించి తెలుసుకున్నారు. దీనివల్ల విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవడానికి ప్రేరణ లభించింది. అనంతరం రంగరాయ వైద్య కళాశాలలోని అనాటమీ ల్యాబ్‌ను సందర్శించారు. అక్కడ మానవ శరీర నిర్మాణం, వివిధ మానవ అవయవాలు, శరీర భాగాలకు సంబంధించిన నమూనాలు, శాస్త్రీయ ప్రదర్శనలను పరిశీలించారు. పాఠ్యపుస్తకాలలో చదివిన మానవ శరీర నిర్మాణ శాస్త్రాన్ని ప్రత్యక్షంగా గమనించడం ద్వారా విద్యార్థులకు వైద్య విజ్ఞానంపై ఆసక్తి పెరిగింది. తదుపరి కోరింగ వన్యప్రాణి అభయారణ్యం, మడ అడవులను సందర్శించారు. అక్కడి జీవవైవిధ్యం, మడ అడవుల ప్రత్యేకత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర, తీరప్రాంతాల రక్షణలో వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. మడ అడవులలోని బోర్డు వాక్‌పై నడుస్తూ ప్రకృతిని నిశితంగా పరిశీలించారు. అలాగే బోటు పాయింట్ వద్ద మడ అడవుల పరిసరాలను గమనించి, సహజ పర్యావరణ వ్యవస్థల పట్ల అవగాహన పెంపొందించుకున్నారు.
ఈ యాత్ర ద్వారా విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం ద్వారా శాస్త్రీయ విజ్ఞానం, పరిశీలనా నైపుణ్యాలు, ప్రకృతి అధ్యయనం, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యంపై అవగాహనను పొందారు. ఇంజినీరింగ్, వైద్య, పర్యావరణ రంగాలపై వారికి కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం లభించింది. తరగతి గది అభ్యసనాన్ని వాస్తవ ప్రపంచ అనుభవాలతో అను సంధానించడంలో ఈ యాత్ర ఎంతో ఉపయోగకరంగా నిలిచింది అన్నారు. విద్యార్థులకు అల్పాహారంగా తీపి, కారం స్నాక్స్‌తో పాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, సౌకర్యాలకు ప్రాధాన్యం ఇస్తూ యాత్రను నిర్వహించారు. శ్రీపీఠం ని సందర్శించారు
పీఎం పాఠశాలల లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, అనుభవపూర్వక అభ్యసనం, పర్యావరణ స్పృహ, ఉన్నత విద్యపై ఆసక్తిని పెంపొందించడమే ఈ విద్యా విజ్ఞాన యాత్ర ప్రధాన ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయుల బొమ్మిశెట్టి జగ్గారావు పేర్కొన్నారు.

## పాత్రికేయులపై దాడిని ఉపేక్షించేది లేదు..



**-ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతా.**

**-గోమాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ జరపాలి.**

**-జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.**

**కిర్లంపూడి/?ప్రత్తిపాడు, పెన్ పవర్,అక్టోబర్,11:**ప్రత్తిపాడు మండలంలో పాత్రికేయుడిపై గోవులు మాఫియా దాడి చేయడం అత్యంత అమానుషమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.ఆదివారం ప్రత్తిపాడు మండలం రౌతుపాలెంలో దాడికి గురైన పాత్రికేయుడు సిగిరెడ్డి రమేష్‌ను ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకుని, రమేష్‌కు పార్టీ తరపున పూర్తి సంఘీభావం తెలిపారు.
?ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ సమాజంలోని తప్పులను ఎండగట్టే పాత్రికేయులపై భౌతిక దాడికి దిగడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయాన్ని తమ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తానన్నారు.
పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తి ఈ దాడికి పాల్పడటం గమనించదగ్గ విషయమన్నారు. ఈ ఘటనలో ఇప్పటికే ఒకరని జైలు కు పంపిన మిగిలిన ముగ్గురు నిందితులను కూడా పోలీసులు వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
?అలాగే, గోమాఫియాతో ఈ వ్యక్తులకు ఉన్న సంబంధాలపై సమగ్రమైన పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అధికారులను కోరారు. లంపకలోవ ప్రాంతంలోని 'డి' పట్టా భూముల్లో నకిలీ గోశాల పేరుతో అక్రమంగా చేపడుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని, దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చదలవాడ బాబి, చక్కపల్లి నాని, సిగిరెడ్డి దొర, జల్లిగంపల బాబి, గౌతు గంగ బాబు, చీకట్ల రాంబాబు, శెట్టి సుబ్బారావు, గంటా శ్రీనుద స్థానిక మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 67వ వార్షిక ఉత్సవాలు



**పెన్ పవర్ ప్రతినిధి (సామర్లకోట)** సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలోని శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 67వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఉదయం 8.28 గంటలకు కలశస్థాపనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. సమితి పూర్వ సభ్యులు 1960లో ప్రారంభించిన శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని వివరించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 5.15 గంటలకు సుప్రభాత హారతి, ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు ఏకవార రుద్రాభిషేకం, విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సువాసినులచే శ్రీ లలితా సహస్రనామ పారాయణ, సాయంత్రం 5.30 గంటల నుంచి కుంకుమార్చనలు, 6.30 గంటలకు నిత్యపూజ, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాత్రి 8.30 నుంచి 10 గంటల వరకు వివిధ భజన బృందాలచే నామసంకీర్తన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 17వ తేదీన ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు విద్యార్థులచే సామూహిక సరస్వతీ పూజలు, 19వ తేదీ సోమవారం ఉదయం 5 నుంచి 8 గంటల వరకు సామూహిక అష్టలక్ష్మీ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, మహా అన్నదానం కార్యక్రమాలతో ఉత్సవాలను ముగించనున్నట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, సభ్యులు తోటకూర నారాయణరావు, నువ్వుల వెంకట్రాజు, చందవోలు వీర వెంకట సత్యనారాయణ, ఆచంట సత్యనారాయణ, నువ్వుల బాబ్జి, నువ్వుల సూర్యచంద్రరావు, తోట రమణ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్

సోమవారం 12 అక్టోబర్ 2026

# వెల్ల వేణుగోపాలస్వామి ఆలయంలో వైభవంగా అమ్మవారి శ్రీచక్ర ప్రతిష్ఠ





- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం రూరల్, పెన్ పవర్,అక్టోబర్ 11:** రామచంద్రపురం రూరల్ మండలం వెల్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో అమ్మవారి శ్రీచక్ర ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఆకుల నారాయణరావు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన మనిషికి మానసిక ప్రశాంతతను అందించడంతోపాటు సమాజంలో ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆలయాల్లో నిర్వహించే పూజలు, పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలోపేతమవుతుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

వచ్చే నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేపడుతోందని నిర్వాహకులు తెలిపారు.ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకర శ్రీనివాస్,గెడ్డం బాబురావు,వట్టికూటి ఏసుబాబు,టీడీపీ సీనియర్ నాయకుడు కంచుమర్తి బాబురావు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో వైభవంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు.

**బాలా త్రిపురసుందరి అమ్మవారికి కలశ స్థాపన, విశేష పూజలు**





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 11:**శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏలేశ్వరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలా త్రిపురసుందరి అమ్మవారిని పూజిస్తూ భక్తులు కుంకుమార్చనలు, ధూపదీప నైవేద్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఏలేశ్వరం దిబ్బలపాలెంలో అజయ్ చక్రవర్తి, శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శిడగం వెంకటేశ్వరరావు, త్రివేణి దంపతులు కలశ స్థాపన చేసి, పీఠంపై కూర్చుని అమ్మవారికి ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉమఅలాగే సంతోష్ మాత ఆలయం వద్ద మూదినారాయణ స్వామి, సునీత దంపతులు శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారికి కలశ స్థాపన పీఠంపై కూర్చుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. లింగవరం కాలనీలో జువ్విన వీర్రాజు, వీర రాఘవమ్మ దంపతులు పీఠంపై కూర్చుని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తోటవీధిలో కండాబత్తుల నూకరాజు, భువనేశ్వరి దంపతులు కలశ స్థాపన చేసి పీఠంపై కూర్చుని వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య బాల త్రిపుర సుందరి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల మండపాలకు ఉపవాసం ఉన్న భక్తులు, భవాని మాలదారులు, అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.





## స్థానిక స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ**



**కిర్లంపూడి,పెన్ పవర్, అక్టోబర్ 11:** రానున్న స్థానిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు, సమిష్టిగా కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ పిలుపునిచ్చారు.కిర్లంపూడి మండలం కృష్ణవరంలో వైసీపీ గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోగ్రామానికి చెందిన వివిధ అనుబంధ సంఘాల నాయకులకు పార్టీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కృష్ణవరంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పుర్రె పద్మారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ వ్యవసాయ విభాగం అధికార ప్రతినిధి ఆడారి రాజబాబు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు పలికెల గంగరాజు, జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షుడు దాడి రాజగోపాల్,నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు పాతంశెట్టి కృష్ణమూర్తి, బూత్ కమిటీ అధ్యక్షుడు పల్లెల వెంకట అప్పలరాజు (అరుబోలు వాసు), విద్యార్థి విభాగం అధ్యక్షుడు నకిరెడ్డి సుధాకర్, జిల్లా కార్యదర్శి బేరి వీర వెంకట సత్యనారాయణ (బాబ్జి), జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి ఓలేటి రాజేశ్వరరావు,(రాజు )మండల పార్టీ అధ్యక్షుడు పెనగంటి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు పాముల చంటి, వాలంటరీ విభాగం అధ్యక్షుడు అడబాల సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి అడబాల నాగు, కార్యవర్గ సభ్యుడు గెంజి శేఖర్, పాముల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పైనా ఉండాలి.



**కిర్లంపూడి,పెన్ పవర్, అక్టోబర్, 11:** దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు జనసేన పార్టీ నాయకులు చదలవాడ బాబి అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకుని జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ దుర్గాఅమ్మవారిని, జగపతినగరం పెద్ద రామాలయం వద్ద మహిళా మండలి సభ్యులు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన అమ్మవారిని, జగపతినగరం గౌరీ దేవి గుడి దగ్గర మహిళా మండలి సభ్యులు ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా చదలవాడ బాబీ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం ప్రభాకర్, యల్లపు శివ, నంది రాజా, మహిళా మండలి సభ్యులు,అభయ దుర్గా అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఆడారి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## పెదశంకర్లపూడిలో ఘనంగా దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం.



- అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపైనా ఉండాలి.
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభరాజా

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్, 11:**ప్రత్తిపాడు మండలం, పెదశంకర్లపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరపుల సత్యప్రభరాజా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపైనా అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో ఘనంగా దుర్గాదేవి అమ్మవారి బోనాల సంబరాలు.

-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు.





**కిర్లంపూడి/ప్రత్తిపాడుపెన్ పవర్, అక్టోబర్ 11:** నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన దుర్గాదేవి అమ్మవారి బోనాల పండుగ సంబరాల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభరాజా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరపుల సత్యప్రభరాజా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## లింగంపర్తి లో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం.

- ఆడ శిశువును కాపాడుకుందాం సృష్టిని రక్షించుకుందాం.




**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 11:** మండల పరిధి లింగంపర్తి గ్రామంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా లింగంపర్తి లో జే అన్నవరం పిహెచ్సి వైద్య బృందం బాలికా దినోత్సవం ప్రత్యేకతను చాటుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు బి. జయరాం మాట్లాడుతూ ఆడ శిశువును కాపాడుకుందాం–సృష్టిని రక్షించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆడ శిశువుల ప్రాముఖ్యతను వివరిస్తూ 18 ఏళ్ల లోపు బాల్య వివాహాలు , టీనేజ్ ప్రెగ్నెన్సీల వల్ల తల్లులలో రక్తహీనత, అధిక రక్తపోటు వంటి ప్రాణాంతక సమస్యలు రావడంతో పాటు, పోషకాహార లోపం వల్ల అకాల ప్రసవాలు జరిగి తక్కువ బరువుతో పుట్టే శిశువులలో రోగనిరోధక శక్తి తగ్గి మరణాల రేటు పెరుగుతుంది అన్నారు.లింగ వివక్ష కారణంగా పెరుగుతున్న భ్రూణ హత్యల వల్ల స్త్రీ, పురుషుల నిష్పత్తి దెబ్బతింటోందని, వీటిని అరికట్టడానికి పి సి పి ఎన్ డి టి చట్టం ద్వారా లింగ నిర్ధారణ చేయడం నేరమని, ఉల్లంఘిస్తే జైలు శిక్ష, జరిమానాలు , లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .బాల్య వివాహాలను అరికట్టి ఆడ శిశువును కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జి నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు పి నాని బాబు, డి రాజు, ఎం ఎల్ హెచ్ పి జి గౌతమి, ఏఎన్ఎం కే సుబ్బలక్ష్మి,ఆశాలు శాంతి, శ్రీదేవి, రాణి, నాని తల్లి, చంటమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పెనికేరులో వైభవంగా దేవీ శరన్నవరాత్రులు.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 11:**మండలంలోని పెనికేరు గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని కాపుల రామాలయం, శెట్టిబలిజ రామాలయం వద్ద ప్రత్యేక పందిరులను ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయాలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత విగ్రహాలను మేళతాళాలు నడుమ పానకాల కావిళ్లతో భక్తులు ఊరేగింపుగా మందిరాలకు తీసుకొచ్చారు. ఉత్సవాల సందర్భంగా పలువురు భక్తులు దుర్గామాత దీక్షను స్వీకరించారు. హిందూ సంప్రదాయంలో దేవీ శరన్నవరాత్రులకు విశేష ప్రాధాన్యం ఉంది. తొమ్మిది రోజుల పాటు దుర్గాదేవిని వివిధ రూపాల్లో ఆరాధిస్తూ భక్తులు పూజలు, వ్రతాలు నిర్వహిస్తారు. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ ఉత్సవాలను భావిస్తారు. అమ్మవారి అనుగ్రహంతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థిస్తారు. నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com